
కేపీహెచ్‌బీ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి


ఓటు వేసిన అనంతరం కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


మల్లంపేట్‌లో పోలింగ్ బూత్‌లో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, సుభాష్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి పోలింగ్ సరళిని తెలుసుకున్న రాగిడి లక్ష్మారెడ్డి


గాజులరామారం తత్వాగ్లోబల్ స్కూల్‌లో ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


కుటుంబసభ్యులతో కలిసి బాలానగర్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ప్రశాంతంగా ఎన్నికలు

● ఓటింగ్‌పై కానరాని ఓటరు ఆసక్తి ● పలు చోట్ల మొరాయించిన ఈవీఎంలు

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 6 గంటలకే ఎన్నికల సిబ్బంది, అధికారులు, వివిధ పార్టీల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో ఎన్నికల హడావిడీ మొదలైంది. సీనియర్ సిటిజన్లు, రిటైర్డు ఉద్యోగులు 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మొదటి ఓటు తామే వేశామంటూ సెల్ఫీలు దిగుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఎండల నేపథ్యంలో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నానికి రద్దీ తగ్గిపోయినప్పటికీ.. సాయంత్రం పుంజుకుంది. ఈ ఎన్నికలకు కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత ఉత్సాహంగా ఓటు వేశారు. వృద్ధులు, నడవలేని వారు, వీల్‌చైర్స్‌లో వచ్చి ఓటు వేశారు. దివ్యాంగులు సైతం ఓటు వేశారు. కుత్బుల్లాపూర్ వెన్నెలగడ్డ, నిజాంపేట్ ప్రాంతాల్లో రెండు ఈవీఎంలు అరగంట సేపు మొరాయించాయి.

ఓటు వేసిన ప్రముఖులు

చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని మసీదుబండ చీరాక్ స్కూల్‌లో ఆర్టీసీ ఎండి సజ్జనార్ కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుటుంబసభ్యులతో కలిసి వివేకానందనగర్‌లో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్ కూకట్‌పల్లిలో ఓటు వేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ మసీదుబండలో ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ నల్లగండ్లలో, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కుటుంబసభ్యులతో కలిసి ఖాజాగూడ గ్రామంలో ఓటు వేశారు.

ఏపీ ఓటర్ల లోటును భర్తీ చేసిన సాఫ్ట్‌వేర్, గేటెడ్ కమ్యూనిటీ ఓటర్లు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 43.95 శాతం ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గంలో 7,58,108 ఓటర్లకు గాను 3,33,181 ఓట్లు పోలయ్యాయని అధికారులు తెలిపారు. ఈసారి వినూత్న ఓటింగ్ సరళి కనిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికల ఉండడంతో సెటిలర్లు ఏపీలో ఓటు వేసేందుకు వెళ్లారు. అయితే నగరానికి చెందిన సుమారు 6 లక్షల మంది ఓటర్లు ఆంధ్రాకు వెల్లడంతో ఓటింగ్ శాతం భారీగా తగ్గుతుందని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు దూరంగా ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, గేటెడ్ కమ్యూనిటీవాసులు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఒక కొత్త ఒరవడి ప్రారంభానికి సంకేతంగా నిలిచింది. దీంతో ఆంధ్రా ఓటర్లు ఏపీకి వెళ్లడంతో తగ్గుతుందనుకున్న పోలింగ్ శాతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, గేటెడ్ కమ్యూనిటీ వాసులు భర్తీ చేసినట్లైందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.


శంభీపూర్ గ్రామంలో ఓటు వేయడానికి క్యూలో నిలుచున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు


రోడ్డుపై బారులు తీరిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్లు


సెయింట్ ఆంథోని స్కూల్ పోలింగ్ బూత్‌లలో ఓటు వేసేందుకు బారులు తీరిన జనం


కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన జనం


జగద్గిరిగుట్టలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సీపీ అవినాష్ మహంతి


మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొలి సంబురం



తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువ ఓటర్లు


కేపీహెచ్‌బీ 9 ఫేజ్ మహిళా మండలి భవనంలో ఓటు వేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు


ఓటు వేసిన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు



మధ్యాహ్నం 2.20 గంటల సమయంలో ఖాళీగా ఉన్న వివేకానందనగర్‌లోని పోలింగ్ కేంద్రం


కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా


స్టార్ ఆస్పత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రమేష్ గూడపాటి దంపతులు


ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్


ఓల్డుబోయినపల్లిలో ఓటు వేసిన కార్పొరేటర్ నర్సింహ్మయాదవ్


ఓటు వేసిన రంగారెడ్డినగర్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్


ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధుడికి సాయం చేస్తున్న పోలీస్


పక్షవాతం వచ్చినా ఓటు వేసేందుకు బంధువుల సాయంతో వచ్చిన వృద్ధుడు


స్థానికుల సాయంతో ఓటు వేసేందుకు వస్తున్న 96 ఏళ్ల వృద్ధురాలు


ఓటు కోసం వచ్చిన దివ్యాంగులు


మనుమడి సాయంతో ఓటు వేసేందుకు వచ్చిన నాగేశ్వరరావు


86 ఏళ్ల వయస్సులో ఓటు వేసేందుకు వచ్చిన యాదమ్మ

వైభవంగా శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు

ఖైల్‌కాలనీ, మే13 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఇఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించి, విగ్రహాలను ప్రతిష్ఠించి 55 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిత్యపూజతో పాటు, అభిషేకాలు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీనివాసునికి మూలమంత్ర హోమం, మహాసుదర్శన హోమం, శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిత్యహోమం, పారమార్థిక హోమం తదితర పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను గరుడవాహనం వాహనంపై అలంకరించి దేవాలయ ప్రాంగణంలో ఊరేగించారు. దేవస్థాన ప్రధానార్చకులు రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో ఆలయ కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

● ఎవరూ పిలవలే..



కొంపల్లి మున్సిపల్‌లో సోమవారం అడ్డా కూలీలు పని కోసం ఎదురు చూస్తున్నారు. ఈ అడ్డా వద్ద రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కూలీలు ఎక్కువగా ఉంటారు. వీరిని 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా.. ఓటు వేయడానికి ఎందుకు ఊరికి వెళ్లలేదంటే, 'ఈ ఎన్నికల్లో మాకు ఊరి నుంచి ఏ నాయకుడు ఫోన్ చెయ్యలేదు. అందుకే పోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కార్లు పెట్టి తోలుకెళ్లారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎవరూ పట్టించుకోకపోవడంతో పని కోసం అడ్డా వద్దకు వచ్చాం' అని తెలిపారు.

- పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి


రిధిమా


ప్రంజలీ సింగ్


అనన్య అంబూజ

సీబీఎస్ఈ ఫలితాల్లో వికాస్ విద్యార్థుల ప్రతిభ

నిజాంపేట్, మే 13(ఆంధ్రజ్యోతి): సీబీఎస్ఈ 2024 పదో తరగతి ఫలితాల్లో బాచుపల్లిలోని వికాస్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 5 వందల మార్కులకు గాను 496 మార్కులు సాధించిన రిధిమా అషీష్‌మల్లావాట్ ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో ప్రంజలీసింగ్ ఐదొందల మార్కులకు 495 మార్కులు సాధించారు. తృతీయ స్థానంలో అనన్య అంబూజ ఐదొందల మార్కులకు గాను 494 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అధ్యాపక సిబ్బంది, ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. గణితం, తెలుగు, సాంఘీక శాస్త్ర, ఫ్రెంచ్, సంస్కృతం-ఎ1, ఐటీ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించినట్లు స్కూల్ అధ్యాపకులు తెలిపారు.

● మందు కోసం ముందుగానే..



రాష్ట్రంలో లోకసభ ఎన్నికల నేపథ్యంలో రెండు రోజులు మద్యం దుకాణాలు మూసి వేశారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియడంతో మందుబాబులు వైన్ దుకాణాలు తెరవక ముందే క్యూలో నిలబడ్డారు. కానీ ఓటు వేయడానికి జనం ఆసక్తి చూపలేదు. కానీ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన రహదారిపై గల వైన్ షాపు వద్ద మందు బాబులు మద్యం దుకాణం తెరవక ముందే క్యూలో నిల్చున్నారు.

- నిజాంపేట్, ఆంధ్రజ్యోతి

ఓటర్లకు డబ్బు పంచేందుకు ప్రయత్నం.. నాయకులపై కేసు

కూకట్‌పల్లి, మే 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు డబ్బు పంపిణీ చేసేందుకు ప్రయత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులపై కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే... శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శాతవాహనగర్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తున్నారన్న సమాచారం అందుకొన్న బీజేపీ నాయకులు అక్కడకు చేరుకొన్నారు. కాంగ్రెస్ నాయకులు నుంచి డబ్బుల సంచితో పాటు ఓటర్ల లిస్ట్ ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. డబ్బు సంచితో ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. బీజేపీ నాయకుడు రవి కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ కార్పొరేటర్లు జానకిరామరాజు, భానుప్రసాద్ ఆధ్వర్యంలో డబ్బు పంపిణీ జరుగుతుందని, వారిని అరెస్టు చేయాలని రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని రూ.2.93 లక్షల నగదు స్వాధీనం చేసుకొన్నామని, డబ్బు పంపిణీకి సంబంధించిన సూత్రదారులు ఎవరనేది విచారణ చేపడుతున్నామని ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు.


సంఘటనాస్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సిబ్బందికి నాసిరకం భోజనం

● అసిస్టెంట్ కలెక్టర్ ఆగ్రహం

మదీన: సర్కిల్-10లో పోలింగ్ సిబ్బందికి నాసిరం ఆహారం అందించడంపై హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అమిత్‌కుమార్ అధికారులపై మండిపడ్డారు. ఆహారం అధ్వానంగా ఉండడంతో సిబ్బంది తినడానికి ఆసక్తి కనబరచలేదు. అంతలోనే అటుగా వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్ ఆహారాన్ని చూసి అధికారులను నిలదీశారు.

'మార్మిక నది' ప్రజాచైతన్య కవితా ప్రవాహం

● ఆచార్య కొలకలూరి ఇనాక్

రాంనగర్, మే 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి డాక్టర్. బిక్కి కృష్ణ రచించిన మార్మిక నది కావ్యం ఒక ప్రజాచైతన్య ప్రవాహమని, దీనికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు రావాలని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విశాల సాహితీ, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో చిక్కడపల్లి కళాభారతిలో సోమవారం ప్రముఖ కవి డాక్టర్. బిక్కి కృష్ణ రచించిన మార్మిక నది కావ్యంపై సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బిక్కి కృష్ణ కవిత్వం, పరిశోధనలు, సాహిత్య సేవలు అనితర సాధ్యమని కొనియాడారు. కవి గోరటి వెంకన్న మాట్లాడుతూ.. ఏ కొలమానాలకు అందని స్వచ్ఛమైన కవి, పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాలను ఆకళింపు చేసుకుని నిఖార్సయిన విమర్శనా గ్రంథాలు వెలువరించిన మంచి విమర్శకుడు బిక్కి కృష్ణ అని ప్రశంసించారు. ప్రసిద్ధ కవి డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ.. మార్మిక నది వస్తుశిల్ప శోభితమైన గొప్ప కావ్యమన్నారు. అందులో ప్రతి పేజీలో లోతైన తాత్త్వికతతోపాటు భావుకత, ప్రతీకాత్మకత, అభివ్యక్తి నవ్యత గోచరిస్తుందన్నారు. ప్రముఖ కవి విద్యాధర్ మాట్లాడుతూ శైవకవుల, బసవేశ్వరుని సంఘ సంస్కరణ బిక్కి కృష్ణను ప్రభావితం చేశారన్నారు. రచయిత్రి రోహిణి వంజారి మార్మిక నది పుస్తకాన్ని సమీక్షించారు. ప్రముఖ అనువాదకులు ప్రొఫెసర్ జీవీ రత్నాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుసుమధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు రాధా కుసుమ, బహుజన సిద్ధాంతకర్త బీఎస్ రాములు, ప్రముఖ కన్నడ అనువాదకులు లక్కూర్ ఆనంద్, కె. రవీంద్రాచారి, టి. రంగస్వామి, ఆంగ్లానువాదకవి దామోదరాచారి తదితరులు పాల్గొన్నారు.


మార్మిక నది కావ్యం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు